తాగునీటి కోసం ముందస్తు చర్యలు

- నగరపాలక అధికారులతో మంత్రి టిజి. భరత్ సమీక్ష - నగర ప్రగతికి ప్రణాళికలు రూపొందించండి
- పారిశుధ్యం, కుక్కల సమస్యపై దృష్టి సారించండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

వేసవిలో నగరంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టిజి. భరత్ అధికారులను ఆదేశించారు. శనివారం కర్నూలు ప్రభుత్వ అతిథి గృహంలో మంత్రి నగరపాలక అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్మార్ట్ సిటీకి ధీటుగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రగతి ప్రణాళికలను రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తర్వాత గడువులోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు. వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో కార్పొరేషన్ పరిధిలోని 52 వార్డుల్లో ఎలాంటి తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా, అవసరమైతే ముందస్తు చర్యలను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. పారిశుధ్య పనులను మరింత మెరుగుపరచాలని, కుక్కలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సల రోజువారి సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చెత్త సేకరణ వాహనాల కొరత ఉన్నందున, మరమ్మతులు త్వరితగతిన చేపట్టాలని సూచించారు. పూడికతీత పనులు మరింత వేగవంతం చేయాలన్నారు. ఫిర్యాదులు రాకుండా ముందుగానే సమస్యలను పరిష్కరించాలని సూచించారు. శిథిలావస్థకు చేరుకున్న భవనాల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని, రహదారుల నిర్మాణం, విస్తరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని, నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తగు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. బిసి కార్పొరేషన్ రుణాలకు సంబంధించి అర్హులందరికీ అందేలా అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ ఎస్.రవీంద్రబాబు, అదనపు కమిషనర్ ఆర్‌జివి. కృష్ణ, మేనేజర్ ఎస్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఇ రాజశేఖర్, ఆర్ఒ జునైద్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఇలు శేషసాయి, సత్యనారాయణ, టిపిఆర్ఒ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షకులు నాగరాజు, సూపరింటెండెంట్లు సుబ్బన్న, స్వర్ణలత, రామకృష్ణ, వాజిద్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి భరత్

కెఎంసి పిజి విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

- రాష్ట్ర వ్యాప్త మొదటి మూడు ర్యాంకులు కైవసం - విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

డిసెంబర్, జనవరి 2025లో జరిగిన పిజి. వైద్య విద్యార్థుల పరీక్ష ఫలితాలు డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్ శుక్రవారం విడుదల చేసింది. జనరల్ సర్జరీ పిజీలు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పరీక్షలలో స్టేట్ మొదటి మూడు ర్యాంక్ లను కర్నూలు మెడికల్ కాలేజీ పిజి విద్యార్థులు కైవసం చేసుకున్నారు. రాష్ట్ర టాపర్‌గా మొదటి ర్యాంకు డాక్టర్ డి.విష్ణు శ్రీకర్ రెడ్డి 800 మార్కులకు 613 సాధించారు. రెండవ ర్యాంక్ డాక్టర్ ఎ.తేజేశ్వర్ రెడ్డి 800 గాను 610 మార్కులు సాధించారు. మూడవ ర్యాంకు డాక్టర్ పి. వెంకట శివ నాగజ్యోతి 800 మార్కులకు 602 సాధించారు. ఒకే మెడికల్ కాలేజీ విద్యార్థులు మొదటి మూడు ర్యాంకులు సాధించడం ఒక రికార్డ్ అని జనరల్ సర్జరీ విభాగపు హెచ్ఒడి డాక్టర్ పి. హరిచరణ్ తెలిపారు. రాష్ట్ర ర్యాంకులు సాధించి కళాశాల గౌరవాన్ని పేరును నిలబెట్టినందుకు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు పిజి. విద్యార్థులను అభినందించారు. మొదటి మూడు ర్యాంకులు సాధించిన పిజి. విద్యార్థులు పేదప్రజలకు సేవ చేయాలని అన్నారు. చదివిన కాలేజీని, విద్య నేర్పిన గురువులను, ఎప్పటికీ మరిచిపోకూడదని మరింత ఎత్తుకు ఎదగాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు పిజి విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపల్ చిట్టి నర్సమ్మ మాట్లాడుతూ జనరల్ సర్జన్ విభాగపు సిబ్బందిని ఈ సందర్భంగా ఆమె అభినందించారు. రాష్ట్ర ర్యాంకులు సాధించడంలో ప్రొఫెసర్లు, ఇతర ఫ్యాకల్టీ సభ్యుల కృషి ఎంతో వుందని వారిని అభినందించారు. వివిధ విభాగాల ప్రొఫెసర్లు సందర్భంగా జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ పి.హరిచరణ్, సిబ్బందిని, ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. జనరల్ సర్జరీ హెచ్ఒడి డాక్టర్ పి. హరిచరణ్, ప్రొఫెసర్లు డాక్టర్.రామకృష్ణ నాయక్, డాక్టర్ కోటిరెడ్డి, డాక్టర్ చక్రవర్తి, డాక్టర్ మాధవి శ్యామల, డాక్టర్ జయరాం, అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయ్ అసోసియేట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

- 611 మంది విద్యార్థులు గైర్హాజరు

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. జిల్లావ్యాప్తంగా జరిగిన మొదటి రోజు ఇంటర్మీడియట్ పరీక్షలకు మొత్తం 23755 మంది విద్యార్థులు రాయాల్సి ఉండగా 23144 మంది రాశారు. ఎక్కడా పరీక్ష కేంద్రంలో విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ చేయు చేసుకోలేదు. ఇంటర్మీడియట్ బోర్డు ఉన్నతాధికారులు, సిట్టింగ్ ఫ్లయింగ్ స్క్వార్డ్ బృందాలు దాదాపుగా 43 పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడ్డారు. ఆర్‌టిసి యాజమాన్యం ప్రత్యేకంగా బస్సులను కొన్నిచోట్ల ఏర్పాటు చేసినప్పటికీ విద్యార్థులకు సకాలంలో నడపకపోవడంతో తీవ్ర అవస్థలు పడ్డారు.

దూపాడు గ్రామాన్ని కాలుష్యం నుంచి కాపాడండి

-కెవి.సుబ్బారెడ్డి, అశోక్ ఇంజినీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి - సిపిఎం ఆధ్వర్యంలో దీక్షలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కాలుష్యం నుంచి దూపాడు ప్రజలను కాపాడాలని, కెవి.సుబ్బారెడ్డి, అశోక ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని కాలేజీల ఎదుట చేపట్టిన దీక్షలను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు జి.రామకృష్ణ ప్రారంభించారు. సిపిఎం మండల నాయకులు కె.మధు అధ్యక్షత వహించారు. జి.రామకృష్ణ, మండల కార్యదర్శి ఎ.కృష్ణ మాట్లాడారు. కల్లూరు మండలం దూపాడు గ్రామంలో సుమారు 300 కుటుంబాలు నివాసం ఉంటున్నాయన్నారు. గ్రామాన్ని కార్పొరేషన్లో విలీనం చేశారని, కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇటువంటి సమయంలో కెవి.సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ, అశోక మహిళా ఇంజనీరింగ్ కాలేజీల బాత్రూంల నీళ్లు, టాయిలెట్స్ నీళ్లు హంద్రీ నదిలోకి వదిలి, కలుషితం చేస్తున్నారని, గ్రామస్తులు అనారోగ్యాల పాలవుతున్నారని చెప్పారు. ఈ సమస్యపై అనేకమార్లు అధికారులకు విజ్ఞాపన చేసినప్పటికీ స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడ్లప్పగించి చూస్తున్నారు తప్ప మురుగునీరు రాకుండా కట్టడి చేయడం లేదన్నారు. దీని వెనకాల ఉండే రహస్యం ఏమిటో ప్రజలకు అర్థం కావడం లేదని తెలిపారు. కనీసం మంచినీటిని కూడా నోచుకోలేక కార్పొరేట్ కాలేజీలు వదిలిన మురుగు నీటిని తాగే దుస్థితి ఏర్పడిందని చెప్పారు. ఇదేనా ప్రజా ప్రభుత్వం అంటే! వారు నిలదీశారు. ప్రజలను పక్కదారి పట్టించడం, మోసం చేయడం అంతేకాదు కొంతమందిని ప్రలోభ పరుచుకొని తమ కాలేజీలో మురుకునీళ్లు నదిలోకి పంపుతున్నారని అన్నారు. ఫిల్టర్ నీళ్లు అందిస్తామని చెబుతున్నారని, హంద్రీనదిలో ఉన్న సురక్షితనీరు వదులుకోవడానికి సిద్ధంగా లేమని గ్రామస్తులు ముక్తకంఠంతో చెప్పాలని కోరారు. అశోక్ ఉమెన్ కాలేజీ యాజమాన్యం అమ్మాయిలను శిబిరం దగ్గరికి పంపి గొడవ చేసే ప్రయత్నం సరైన పద్ధతి కాదని, ప్రజాస్వామ్య విరుద్ధమని ప్రజలు తమ సమస్యను శాంతియుతంగా నిరసన తెలియజేసే హక్కు ఉందని హక్కును రెండు కాలేజీల యాజమాన్యం కాలరాసే ప్రయత్నం చేశారని, దీనిని ప్రజలు ప్రజాతంత్ర వాదులు ప్రజాసంఘాల నేతలు మేధావులు పార్టీలు ఖండించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కమిటీలు మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.అబ్దుల్లా రంగప్ప నగర కార్యదర్శి సాయికుమార్ ఉపాధ్యక్షులు పృథ్వి డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ కాలేజీ యాజమాన్యం గ్రామ ప్రజలకు తాగునీటికి భంగం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేవలం కాలేజీల లాభార్జనే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని వివరించాలన్నారు. సమస్య పరిష్కారం కాకుంటే సిపిఎం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సోమవారం రోజు జరిగే కల్లూరు మండల తహశీల్దార్ కార్యాలయం ముట్టడికి కలిసొస్తామన్నారు. హరిబాబు దూపాడు గ్రామ ప్రజలు షేక్షావలి, ఈశ్వర్, వినోద్, గాలెన్న, నారాయణ పాల్గొన్నారు.

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న రామకృష్ణ

అన్యాయపు బడ్జెట్

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. మొత్తం బడ్జెట్ రూ.3 లక్షల 22 వేల 359 కోట్లతో వార్షిక బడ్జెట్‌ను ప్రతిపాదించారు. ఉమ్మడి జిల్లాకు రాష్ట్ర బడ్జెట్‌లో ఉమ్మడి కర్నూలు జిల్లాకు అన్యాయం జరిగింది. కొత్త ప్రాజెక్టుల ఊసే లేదు. కర్నూలు జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీలిస్తున్నా బడ్జెట్‌లో మాత్రం కేటాయింపులు చేయలేదు. గుండ్రేవుల, వేదవతి, ఆర్‌డిఎస్ కుడి కాలువ నిర్మాణాలకు ఎలాంటి నిధులు కేటాయించలేదు. కేటాయింపుల్లో ప్రధానంగా జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.446.34 కోట్లు కేటాయించారు. అందులో కెసి కెనాల్‌కు రూ.10.24 కోట్లు, ఎస్ఆర్‌బిసి కోసం రూ.9.02 కోట్లు, గురు రాఘవేంద్ర ప్రాజెక్టుకు రూ.34.06 కోట్లు కేటాయించారు. 68 చెరువులు నింపే పథకానికి రూ.37 కోట్లను కేటాయించారు. గాజులదిన్నె ప్రాజెక్టుకు రూ.11.97 కోట్లు, శ్రీశైలం విద్యుత్ ఉత్పత్తి కోసం రూ.3.65 కోట్లు కేటాయించారు. కర్నూలు చీఫ్ ఇంజనీర్ పరిధిలో చేపట్టబోయే కొత్త ప్రాజెక్టులకు రూ.103.27 కోట్లు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. క్లస్టర్ యూనివర్సిటీకి రూ.1.20 కోట్లు, రాయలసీమ యూనివర్సిటీకి రూ.11.28 కోట్లు, తుంగభద్ర పుష్కరాల పనుల రోడ్లకు రూ.5 కోట్లు కేటాయించారు. నంద్యాలతో పాటు రాష్ట్రంలోని మరో రెండు వైద్య కళాశాలలకు కలిపి రూ.245 కోట్లు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. కర్నూలులో సామాజిక వ్యతిరేక, ప్రమాదకర కార్యకలాపాల నియంత్రణ మండలి ఏర్పాటుకు రూ.31 లక్షలు కేటాయించారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఉర్దూ యూనివర్సిటీ ప్రస్తావన లేకుండా పోయింది. ఇప్పటికే ఆపేసిన ఆదోని వైద్య కళాశాల నిర్మాణ పనుల కోసం కేటాయింపులేవీ చేయలేదు. దీంతో ఆదోని వైద్య కళాశాల నిర్మాణం ఆగిపోనుంది. రాష్ట్ర బడ్జెట్‌లో జిల్లాకు అరకొర కేటాయింపులు కేటాయించడంపై జిల్లా వాసుల నుంచి తీవ్ర అసహనం వ్యక్తం అవుతోంది.

శనగ రైతుకు నిరాశ : పప్పు శనగ ధర మరింత పెరుగుతుందని భావించిన రైతులకు నిరాశ ఎదురైంది. దిగుబడి తక్కువగా ఉండడంతో అమ్మితే గిట్టుబాటు కాదని చాలామంది రైతులు నిల్వ ఉంచారు. ధర పెరిగే సూచనలు కనిపించడం లేదు. గత రబీలో పండిన పప్పు శనగకు మార్కెట్‌లో ఓ మోస్తరు ధర ఉంది. క్వింటాకు రూ.5,600 నుంచి రూ.5,700 ఇచ్చారు. ఈ ధరకు అమ్మితే గిట్టుబాటు కాదని రైతులు పేర్కొంటున్నారు. గతేడాది రబీలో అధిక వర్షాల కారణంగా పప్పు శనగ పంట దిగుబడులు ఆశించిన మేరకు రాలేదు. ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్లు రావాల్సి ఉండగా, కేవలం 4 క్వింటాళ్లు వచ్చింది. ఈసారి కంది పంట ఎక్కువ మంది రైతులు సాగు చేయడంతో శనగ పంట తక్కువగా విత్తడంతో మంచి ధర వస్తుందని రైతులు భావించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3.3 లక్షల ఎకరాల్లో, కర్నూలు జిల్లాలో 1.42 లక్షల ఎకరాల్లో శనగ పంటను సాగు చేశారు. డిసెంబర్ చివరి వరం నుంచి జనవరి చివరి వారం వరకు పంటను కోశారు. గతేడాదితో పోలిస్తే ధర రూ.500 తక్కువగానే ఉంది. క్వింటా రూ.6 వేలకు మించి రేటు వస్తుందని ఆశించారు. దిగుబడులను అమ్మకుండా, గోడౌన్లకు తరలించారు. గత 15 రోజులుగా ధర క్షీణిస్తూ వస్తోంది. వచ్చే నెలలో ఉత్తరాది రాష్ట్రాలు దిగుబడులు చేతికి వస్తాయి. రేట్లు తగ్గే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం పప్పు శనగకు మద్దతు ధర ప్రకటించి రూ.6 వేల మద్దతు ధరతో కొంటే, తమకు మేలు జరుగుతుందని రైతులు చెబుతున్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా కొనే సరుకుకు ప్రభుత్వం సకాలంలో డబ్బులు చెల్లించదని కొందరు రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీశైలానికి యాత్రికుల తాకిడి : మహాశివరాత్రికి శ్రీశైల క్షేత్రానికి యాత్రికుల తాకిడి భారీగా పెరిగింది. తెలుగు రాష్ట్రాలతో పాటు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిస్సాల నుంచి యాత్రికులు తరలివచ్చారు. 3.5 లక్షల నుంచి 4 లక్షల వరకు యాత్రికులు వచ్చారని అధికారులు అంచనా వేశారు. కాలినకడకన వచ్చే భక్తులు ఆత్మకూరు మండలం వెంకటాపురం నుంచి బైర్లూటి, నాగలూటి, పెచ్చెరువు, భీముని కొలను మీదుగా భారీగా శ్రీశైలం చేరుకున్నారు. వివిధ వాహనాలు, ఆర్‌టిసి బస్సుల్లో కూడా వచ్చారు. కైలాసద్వారం, అటకేశ్వరం, పాతాళ గంగ ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నవాహక దీక్షతో 11 రోజులపాటు నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ప్రభోత్సవం, నంది వాహన సేవ, లింగోద్భవకాల మహారుద్రాభిషేకం, పాగాలంకరణ, ప్రత్యేక వేదికపై కల్యాణోత్సవం వంటి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.

చెట్టుకొమ్మ విరిగిపడి బాలికకు గాయాలు అయిన ఘటనపై విచారిస్తున్న అధికారి

విద్యార్థినికి గాయాల ఘటనపై విచారణ

ప్రజాశక్తి సి బెళగల్

మండలంలోనీ పోలకల్ హైస్కూల్ లో చెట్టు కొమ్మ విరిగి పడి బాలికపై పడి గాయాలైన ఘటనపై మండల ప్రత్యేక అధికారి శ్యామలమ్మ, ఎంపిడిఒ రాణెమ్మ సమక్షంలో శనివారం ఆరా తీశారు. హెచ్ఎం రమాదేవి ఉపాధ్యాయులు జరిగిన ఘటనపై వివరిస్తూ సైన్స్ డే సందర్భంగా చెట్టు కింద అవగాహన ఏర్పాటు చేసినట్లు అధికారులతో పేర్కొన్నారు. గాలులు రావడంతోనే ఆ చెట్టు ఒక్కసారిగా విరిగి కొమ్మలు విద్యార్థినీలపై పడ్డాయని ప్రాణప్రాయమేమి లేదని విచారణలో అధికారులు పేర్కొన్నారు.చెట్టును తొలగించి ప్రమాదకర వృక్షాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి పదవ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించి, అందుకు ఉపాధ్యాయులు పాటు పడాలని కోరారు. వంటలను నాణ్యతను తనిఖీ చేసి సహపంక్తి భోజనం చేసి నాణ్యతలో మెలకువలు పాటించాలని హెచ్చరించారు.

విద్యార్థిని శ్రీలేఖను పరామర్శించిన కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

సి.బెళగల్ మండలం, పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రీలేఖ మీద చెట్టు విరిగి పడడంతో గాయాలై ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఈ నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష హాస్పిటల్‌కు విద్యార్థిని పరామర్శించారు. పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు.స్కూలు ఆవరణంలో మీటింగ్ జరుగుతుండగా హఠాత్తుగా పక్కన ఉన్న చెట్టు కూలిపోయి విద్యార్థుల మీద పడడంతో 8వ తరగతి చదువుతున్న శ్రీలేఖ అనే విద్యార్థినికి నడుముకు గాయాలు కాగా మరో ఆరుగురికి చిన్నపాటి గాయాలు అయ్యాయి. నడుముకు దెబ్బ తగిలిన విద్యార్థినిని అంబులెన్స్‌లో గ్రామంలో ఉన్న పిహెచ్‌సికి తరలించి, అక్కడ ఫస్ట్ ఎయిడ్ చేయించి, కర్నూలు జనరల్ హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. కలెక్టర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉన్న విద్యార్థినిని పరామర్శించారు.. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్య సేవలు అందచేయాలని ఆస్పత్రి సూపరింటెండెంట్, వైద్యులను ఆదేశించారు. తల్లిదండ్రులతో మాట్లాడి, ఆందోళన చెందవద్దని, విద్యార్థినికి మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు.. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సంబంధిత విభాగాల వైద్యులు ఉన్నారు.

శ్రీలేఖను పరామర్శిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాష


13 వార్డు బంగారు పేటలో పింఛన్ పంపిణీ చేస్తున్న మంత్రి టిజి.భరత్

ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోని 13వ వార్డు బంగారుపేట ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టిజి. భరత్, నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.

పెన్షన్ పంపిణీ చేసిన కెఇ. శ్యామ్ కుమార్

పత్తికొండ: ఎన్‌టిఆర్ సామాజిక పింఛన్‌ను వృద్ధులకు, వికలాంగులకు ఇతర పింఛన్లను లబ్ధిదారులకు పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యామ్ కుమార్ శనివారం పంపిణీ చేశారు.ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ మాట్లాడారు. గతంలో రూ.200 రూపాయలు ఉన్న పెన్షన్‌ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2000 చేశారని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకే రూ.4000 పెన్షన్ ఇస్తున్నారని అన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మార్చి 5న విజయవాడలో జరుగు ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. అంజిబాబు మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఓబులేసు కోరారు. చలో విజయవాడ సంబంధించిన కరపత్రాలను కార్మిక కర్షక భవన్‌లో శనివారం వారు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ ఆప్కాస్‌ను రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు తీరని ద్రోహం చేసిందని విమర్శించారు. మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న 45 వేల మందికి రాష్ట్ర ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందని అన్నారు. మున్సిపల్ కార్మికులందరిని ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరారు. విజయవాడలో మార్చి ఆరున ఇంజనీరింగ్ కార్మికులతో ప్రత్యేకంగా జరుగుతున్న ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

ప్రజాశక్తి-పత్తికొండ : రీ సర్వేలో వచ్చిన భూ అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు పత్తికొండ ఆర్‌డిఒ భరత్ నాయక్ తెలిపారు. శనివారం ఆర్‌డిఒ కార్యాలయంలో తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దారు ,మండల సర్వేయర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్‌డిఒ భరత్ నాయక్ మాట్లాడుతూ రైతులు సంతృప్తి చెందేలా సేవలు అందించాలన్నారు. రీ సర్వేలు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.

ఎపిజిబి ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలి

సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి -కోడుమూరు రూరల్

కోడుమూరు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. సిఐటియు అధ్యక్షులు గఫూర్ మియా మండల కార్యదర్శి జిపి వీరన్న మాట్లాడుతూ రాయలసీమ గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం కడపలోనే ఉండటానికి అన్ని సౌకర్యాలున్నాయన్నారు. దానికి సొంత బిల్డింగ్ ఉందని, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం కడపలోనే ఉండాలన్నారు. ఆ రోజు నిర్ణయించిన ప్రకారం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఇతర గ్రామీణ బ్యాంకులతో జాతీయ బ్యాంకులతో పోటీపడి పని చేస్తుందన్నారు. ఇతర గ్రామీణ బ్యాంకులతో పోల్చుకున్నప్పుడు డెబిట్ కార్డు, మొబైల్ బ్యాంకింగ్. ఇంటర్నెట్ బ్యాంకింగ్ వాట్సాప్ బ్యాంకింగ్ ఆన్‌లైన్ అకౌంటు తెరవడం క్యూ ఆర్ కోడ్స్ ఇలా అన్నిటిలోనూ మంచి ఫలితాలు సాధించిందన్నారు. రాష్ట్రంలో గ్రామీణ బ్యాంకుల మొత్తం వ్యాపారంలో 43శాతం వ్యాపారం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గొర్లకాపరుల సంఘం నాయకులు ఎర్ర మద్దిలేటి, చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ నాయకులు కెబి.రమేష్. కె. బుడ్డప్ప, బి.కుమార్, జిసి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఎపిజిబి కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

కర్నూలు చెత్త నగరంగా మారబోతుంది

-రోడ్ల పైన..ఖాళీ ప్లాట్లలో చెత్త కుప్పలు
-చెత్త సేకరించే 80 వాహనాలను సీజ్ ,టాటా ఫైనాన్స్, మెకానిక్ షెడ్లలో మరో 20 వాహనాలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ అంటూ కూటమి ప్రభుత్వం, స్వచ్ఛ కర్నూలు అంటూ నగరపాలక సంస్థ పాలకవర్గం, అధికారుల ప్రచారమే తప్ప పారిశుధ్యం పై తగినంతగా శ్రద్ధపెట్టడం లేదు. దీంతో నగరమంతా చెత్తనగరంగా మారనుంది. నగరంలో రోజు చెత్త సేకరించే 100కు పైగా వాహనాల కొరత ఏర్పడి, కాలువల్లో, రోడ్ల పైన, ఖాళీ ప్లాట్లలో చెత్త పేరుకుపోయి దుర్వాసన, దోమలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నా.. వైసిపి పాలకవర్గం, ప్రతిపక్ష టిడిపి కార్పొరేటర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం బాధాకరమని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి టి.శివారెడ్డి, న్యాయవాది ఆర్.చంద్రశేఖర్, రిటైర్డ్ సబ్ జైలర్ ఎస్. కాడప్ప, పట్టణ పౌరసంక్షేమ సంఘం నాయకులు ఎస్. అన్వర్‌బాష ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు, రిటైర్డ్ అధికారులతో కలిసి వెంకటరమణ కాలనీ ప్రాంతంలో పర్యటించారు. వారు మాట్లాడుతూ నగరంలో చెత్త సేకరించేందుకు వాహనాలను ఏర్పాటు చేసిన రెడ్డి ఏజెన్సీ గతేడాది నుండి కంతులు కట్టనందువల్ల చెత్త సేకరించే 80 వాహనాలను టాటా ఫైనాన్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీల్ చేసి తమ గోడౌన్లలో పెట్టుకున్నట్లు తెలిసింది అన్నారు. నగరపాలక సంస్థకు చెందిన మరో 20 వాహనాలు మరమ్మతుల కోసం మెకానిక్ షెడ్లలో ఉన్నట్లు కింది స్థాయి అధికారులు చెబుతున్నారు. ఒకేసారి 100కు పైగా వాహనాలు కొరత ఏర్పడడంతో నగరంలో రోడ్ల పైన, కాలువల్లో, ఖాళీ ప్లాట్లలో చెత్త పేరుకొని పోయి దుర్వాసన, దోమలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో చెత్తను తగలబెట్టడం వల్ల కాలుష్యం మరింతగా పెరిగే ప్రమాదం ఏర్పడిందన్నారు. ప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించి సీజైన వాహనాలను విడిపించేందుకు, కొత్త వాహనాలను కొనేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ పర్యటనలో ఎన్‌వి. రంగయ్య, సివి.వర్మ, ఎండి.యూనుస్, కె. శ్రీనివాసులు, పురుషోత్తం రెడ్డి, కృష్ణ, మోహన్‌రావు, మధు పాల్గొన్నారు.

చెత్త దిబ్బలను చూపుతున్న పిపిఎస్ఎస్ నాయకులు

దోబీ ఘాటును నిర్మించండి

సర్పంచికి రజక వృత్తిదారుల సంఘం వినతి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

రజక వృత్తి దారులకు దోభీ ఘాట్‌ను నిర్మించాలని ఇ.తాండ్రపాడు సర్పంచి ఎస్.బాలపీరకు రజక వృత్తిదారుల సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎపి రజక వత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గురుశేఖర్ మాట్లాడుతూ... గత అనేక సంవత్సరాలుగా రజక వృత్తిదారులకు బట్టలు శుభ్రపరిచేందుకు అవసరమైన ధోబి ఘాటు గ్రామంలో లేదన్నారు. వేసవి సమీపించడంతో బట్టలు ఉతికేందుకు రజక వృత్తిదారులు తీవ్ర అవస్థలు పడాల్సి వస్తుందన్నారు. ఈ మేరకు గ్రామంలో దోబీ ఘాటును నిర్మించి రజకులను ఆదుకోవాలన్నారు. దీనిపై సర్పంచి బాలపీర స్పందిస్తూ... గ్రామం అభివృద్ధికి మాజీ రాజ్యసభ సభ్యులు టిజి.వెంకటేష్ గ్రామాన్ని దత్తత తీసుకున్న నేపథ్యంలో దోబీ ఘాటు నిర్మాణానికి హామీ ఇచ్చారన్నారు. గ్రామంలో దోబీగాటు నిర్మించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.


రజక వృత్తిదారుల సంఘం నాయకులతో మాట్లాడుతున్న సర్పంచి బాలపీర

మాట్లాడుతున్న రాధాకృష్ణ

వేతనం పెంపునకు 'చలో విజయవాడ'
- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ

ప్రజాశక్తి - ఆదోని

కనీస వేతనం అమలు చేయాలని ఈనెల 10న జరిగే చలో విజయవాడను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ కోరారు. శనివారం ఎన్‌జిఒస్ హోమ్‌లో అంగన్వాడీల సమావేశం వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని కోరారు. సిఐటియు నాయకులు తిప్పన్న, రామాంజనేయులు, అంగన్వాడీ నాయకులు సరోజ, లలిత, గీత, సోమక్క, శ్రీదేవి, కరుణ పాల్గొన్నారు.

ఉపాధి వేతనాలివ్వాలి : వ్యకాస

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

గత 8 వారాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ వేతనాలు ఇవ్వాలని వ్యకాస మండల నాయకులు గోవిందు, పాండురంగ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పాండవగల్లు గ్రామంలో పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి మాట్లాడారు. జనవరి నెల నుంచి ఇప్పటి వరకు ఉపాధి హామీ వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే ప్రభుత్వం పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఉపాధి హామీ మేటీలు హుస్సేని, ఉపాధి కూలీలు హుస్సేని, రాములు, ఈరన్న, ఆంజనేయ, తాయమ్మ, హనుమంతమ్మ పాల్గొన్నారు.

దినదినాభివృద్ధి చెందుతున్న సైన్స్

ప్రజాశక్తి - ఆదోని

నమూనాలను పరిశీలిస్తున్న రామకృష్ణ

సమాజంలో రోజురోజుకూ సైన్స్ అభివృద్ధి చెందుతోందని, అందుకనుగుణంగా ప్రతి ఒక్కరూ పరిణితి చెందాలని అమరావతి పాఠశాల కరస్పాండెంట్ గుడిసె రామకృష్ణ తెలిపారు. సైన్స్ డే సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మానవ మనుగడకు సైన్స్ ఎంతో దోహదపడుతోందని తెలిపారు. సైన్స్.. తరగతి పుస్తకం లాంటిదని, అందుకనుగుణంగా ప్రతి ఒక్కరూ పరిణితి చెంది కొత్త ఆలోచనలకు పదును పెట్టాలని విద్యార్థులకు సూచించారు. అమరావతి పాఠశాల విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానాన్ని ఈ ప్రదర్శనతో బహిర్గతం చేశారని తెలిపారు. విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానంతో కొన్ని ప్రాజెక్టులు రూపొందించారని చెప్పారు. మొదటి, రెండో బహుమతి సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.

కులుమాలలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని కులుమాల గ్రామంలో రూ.15 లక్షలతో సిసి రోడ్డు, డ్రెయినేజీ పనులను టిడిపి నాయకులు నజీర్ సాహెబ్, తిరుపతయ్య నాయుడు, తిమ్మారెడ్డి, చాంద్ బాషా, బుడ్డన్న, మోహన్ రెడ్డి శనివారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ... గ్రామంలోని బీసీ కాలనీలో సరైన రోడ్డు లేక, మురుగునీరు పారేందుకు డ్రెయినేజీ లేక ప్రజలు ఇబ్బంది పడేవారని తెలిపారు. వర్షాకాలంలో సమస్య తీవ్రత ఎక్కువగా ఉండేదని అన్నారు. ఎమ్మెల్యే బీవీ సహకారంతో సమస్య పరిష్కారానికి రూ.15 లక్షలతో పనులను ప్రారంభించినట్లు తెలిపారు. కాంట్రాక్టర్ నాగన్న, రాజేష్, వెంకటేష్, హరికృష్ణ, తిమ్మన్న, దేవవరం పాల్గొన్నారు.

పస లేని బడ్జెట్
- వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫయాజ్ అహ్మద్

ప్రజాశక్తి - ఆదోని

ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలను నిరుత్సాహపరిచి.. పస లేనిదిగా నిలిచిందని వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్ విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సాధ్యం కాని హామీలిచ్చి మాట మరచిందన్నారు. ప్రతి మహిళకూ రూ.1500, ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదని తెలిపారు. నిరుద్యోగులకు రూ.3 వేల భృతి లేదన్నారు. ఈ బడ్జెట్‌లో రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, ఉద్యోగులకు సరైన కేటాయింపులు లేవన్నారు.

చేనేతలకు రూ.కోటితో వీవర్స్ శాల
- ఎమ్మెల్యే డాక్టర్ బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు చేనేత కార్మికులకు రూ.కోటితో వీవర్స్ శాల ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి తెలిపారు. శనివారం పింఛను పంపిణీలో భాగంగా 26వ వార్డులో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం వార్డులో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, కౌన్సిలర్లు రాందాస్ గౌడ్, టిడిపి నాయకులు బందే నవాజ్, తురేగల్ నజీర్ అహ్మద్, రంగస్వామి గౌడ్, రాజు పాల్గొన్నారు. **ఆస్పరి** మండలంలో టిడిపి ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్, ఎంపిడిఒ గీతావాణి, టిడిపి మండల కార్యదర్శి శేషాద్రి నాయుడు, నాయకులు మధు, నెట్టెప్ప పింఛన్లు పంపిణీ చేశారు. **హోళగుంద**లో కూటమి నేతల ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. టిడిపి రాష్ట్ర నాయకులు చిన్నహ్యాట శేషగిరి, మండల కన్వీనర్ టి.తిప్పయ్య, బిజెపి నాయకులు చిదానంద, టిడిపి నాయకులు లక్ష్మన్న, మల్లికార్జున, టిడిపి సోషల్ మీడియా ఇన్‌ఛార్జీ ఖాదర్ బాష పాల్గొన్నారు.

ఆస్పరిలో పింఛను అందిస్తున్న నాయకులు

ఎమ్మిగనూరులో పింఛను అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ

హోళగుందలో పింఛను అందిస్తున్న నాయకులు

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బీవీ

చేనేత కార్మికుని మృతి బాధాకరం
- ఎమ్మెల్యే బీవీ - ప్రభుత్వం తరఫున ఆర్థికసాయం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

చేనేత కార్మికుని మృతి బాధాకరమని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి తెలిపారు. ఎమ్మిగనూరు, కోసిగి రహదారి ఏర్పాటుకు ప్రత్యేక నిధులు తీసుకొస్తామని పేర్కొన్నారు. పట్టణంలోని ఎల్లమ్మ బీడు ప్రాంతంలో నివసిస్తున్న చేనేత కార్మికుడు మాదుగుండు ఆదెన్న వ్యక్తిగత, ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఆ కుటుంబానికి కూటమి ప్రభుత్వం తరపున రూ.1.50 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. శనివారం ఆదెన్న కుటుంబ సభ్యులను వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ... ఎమ్మిగనూరు, కోసిగి రహదారి సమస్య కొన్నేళ్ల నుంచి ఉందని తెలిపారు. అధికారులతో చర్చించి ఈ రోడ్డుకు ప్రత్యేక నిధులు తీసుకొస్తామని చెప్పారు.

సమస్యలు ప్రస్తావిస్తే అరెస్టు చేస్తారా..?
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు అంజిబాబు

ప్రజాశక్తి - మంత్రాలయం

రాష్ట్ర మంత్రి లోకేష్ వస్తారని, వారికి సమస్యలు విన్నవించాలని వచ్చిన సిపిఎం మండల నాయకులను అరెస్టు చేస్తారా అంటూ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎమ్‌డి.అంజిబాబు ప్రశ్నించారు. శనివారం ఆయన మాట్లాడారు. పోలీసులు అత్యుత్సాహం చూపి సిపిఎం నాయకులు జయరాజు, ప్రాణేష్, రాజు, అనిల్, లక్ష్మన్నను అరెస్టు చేయడం తగదని తెలిపారు. ఇలాంటి చర్యలను ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని, లేకపోతే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

ఎంపిడిఒ అల్లా బకాష్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

తాగునీటి వసతి కల్పించండి
- చిప్పగిరి ఎస్సీ కాలనీవాసులు

ప్రజాశక్తి - చిప్పగిరి

గత పదేళ్లుగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని, నీటి వసతి కల్పించాలని చిప్పగిరి ఎస్సీ కాలనీవాసులు కోరారు. శనివారం ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు, తిక్క స్వామి, కొండా గిరి ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో ఎంపిడిఒ అల్లాబకాష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడారు. కాలనీకి నూతన పైపులైన్ వేసేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వేసవిలో తాగునీటికి ఇబ్బందులు పడకుండా జలజీవన్ పథకం కింద నూతన పైపు లైన్ వేయించి కొత్త వాల్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వం కూడా తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలని పదేపదే చెబుతోందన్నారు.

మహారాజ శ్రీ కర్నూలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.147/2020

యస్.ఫాతీమాబీ ... వాది
-వర్సెస్-
యస్.మాసుబ్‌వలి ... ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

యస్.మాసుబ్‌వలి తండ్రి సర్దార్‌మియ్య, వ్యాపారం,ఇంటి.నెం.49-59-ఎ-87-16-1ఎ, లక్ష్మి నగర్, కర్నూలు.

పై నెంబరు దావా వాది,ప్రతివాది నుండి దావా మొత్తము రూ.85,833-00 ముందు వడ్డి,కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న తేది 10-03-2025 పగలు 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలయును. లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 10-03-2025

కె.రామకృష్ణ,
సయ్యద్‌బాష,
జె.దేవేంద్ర
వాది పరం అడ్వకేట్లు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఇ.పి.నెం.13/2024 ఇన్ ఓ.యస్.నెం.1446/2023

కె.లక్ష్మి నారాయణ ...డిక్రిహోల్డర్
-వర్సెస్-
ఎ.అరుణకుమార్ ...జె.డి.ఆర్

జె.డి.అర్‌కు నోటీసులు

ఎ.అరుణకుమార్ తండ్రి ఎ.వేణుగోపాల్, రెవిన్యూ ఉద్యోగి, నివాసం.ఇంటి.నెం.16/17, రాజీవ్‌గృహకల్ప,పెద్దపాడు రోడ్డు, కర్నూలు.

పై నెంబరు దావాలో డిక్రిహోల్డర్/వాది, జె.డి.ఆర్ / ప్రతివాది అయిన మీపైన 19-4-2023 వతేదిన పొందిన డిక్రిని అమలు జరపమని, జె.డి.ఆర్‌ను అరెస్టు చేయమని కోరినాడు. ఇందులో జె.డి.ఆర్ అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 17-03-2025 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 17-03-2025

బంగి.సుధీర్‌కుమార్
డి.హెచ్.ఆర్.పరం అడ్వకేటు
కర్నూలు.

గోప్యంగా హుండీ లెక్కింపు
- వక్ఫ్ బోర్డు అధికారులతో ఎల్లార్తి గ్రామస్తుల వాగ్వాదం
- పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం

ప్రజాశక్తి - హోళగుంద

జిల్లాలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఎల్లార్తి హజరత్ షేక్షావలీ, షాషావలీ సాహెబ్ దర్గా హుండీ లెక్కింపును రాష్ట్ర వక్ఫ్ బోర్డు సూపరింటెండెంట్ షేక్ మహ్మద్ హుస్సేన్, ఎల్లార్తి దర్గా ఇఒ ఇమ్రాన్, వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ సోహెల్ ఆధ్వర్యంలో శనివారం గోప్యంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డు అధికారులతో గ్రామస్తులు సర్దార్, మల్లికార్జున, చిదానంద వాగ్వాదానికి దిగారు. గ్రామస్తులు మాట్లాడుతూ... దర్గా ఆదాయం చూశారని, దర్గాను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశం లేదని మండిపడ్డారు. 2014లో ఎల్లార్తి షేక్షావలీ, షాషావలీ సాహెబ్ దర్గాలు వక్ఫ్‌బోర్డు పరిధిలోకి వెళ్లాయని, పదేళ్లు గడిచినా దర్గా అభివృద్ధి చెందలేదని తెలిపారు. దర్గాపై వచ్చే ఆదాయం మాత్రం ఆరు నెలలకోసారి వచ్చి తీసుకెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దర్గాలో నెలకొన్న సమస్యలు పరిష్కారమయ్యే వరకు హుండీ లెక్కించకూడదంటూ అధికారులను అడ్డుకున్నారు. ట్రెయినీ ఎస్ఐ మహబూబ్ బాషా జోక్యం చేసుకొని గ్రామస్తులతో మాట్లాడడంతో సమస్య సద్దుమణిగింది. ఈ విషయంపై ఎల్లార్తి దర్గా ఇఒ ఇమ్రాన్‌ను వివరణ కోరగా... పోలీసుల సమక్షంలో లెక్కింపు చేపట్టామని, హుండీ లెక్కింపు రాత్రి వరకు జరుగుతుందని తెలిపారు. హుండీ డబ్బులు బ్యాంకులో డిపాజిట్ చేసి, విజయవాడలోని వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యాలయానికి తెలియజేస్తామని చెప్పారు.

ఎల్లార్తి దర్గా హుండీ డబ్బులు లెక్కిస్తున్న అధికారులు

మహారాజ శ్రీ కర్నూలు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి (ప్రొహిబిషన్ మరియు ఎక్స్‌సైజ్) గారి కోర్టులో
ఓ.యస్.నెం.965/2021

కె.సునిత ... వాది
-వర్సెస్-
బి.నర్సింహులు ... ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

బి.నర్సింహులు తండ్రి బి.హనుమంతు, ఇంటి.నెం.27/38ఎ, వెంకటరమణకాలని, కేశవరెడ్డిస్కూల్ దగ్గర, కర్నూలు.

పై నెంబరు దావా వాది,ప్రతివాది నుండి దావా మొత్తము రూ.49,016-00,ముందు వడ్డి,కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు.ఇందులో ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న 21-03-2025 తేది పగలు 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలయును. లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 21-03-2025

జె.లక్ష్మినారాయణ,
వాది పరం అడ్వకేటు,
కర్నూలు.

ఆలస్యమైందని అనుమతి నిరాకరణ
- పరీక్షను కోల్పోయిన ఇంటర్ విద్యార్థిని

ప్రజాశక్తి - గోనెగండ్ల

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో ప్రారంభమయ్యాయి. కెజిబివి, ఎపి మోడల్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల నుంచి తెలుగు పరీక్షకు 267 మంది హాజరు కావాల్సి ఉండగా 261 మంది హాజరైనట్లు చీఫ్ ఎగ్జామినర్ రవికుమార్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నస్రిన్ అనే విద్యార్థిని హెచ్ఇసి మొదటి సంవత్సరం చదువుతున్నారు. తెలుగు పరీక్షకు 10 నిమిషాలు ఆలస్యంగా రావడంతో అధికారులు ఆమెను పరీక్ష కేంద్రంలోకి అనుమతించలేదు. పరీక్ష రాసే అవకాశాన్ని కోల్పోయారు. తమది వ్యవసాయ కుటుంబమని, ఉదయాన్నే పొలం పనులకు వెళ్లడంతో ఆలస్యమైందని, పరీక్ష కేంద్రం దూరంగా ఉండడంతో తన కుమార్తె పరీక్ష కేంద్రానికి రావడం కాస్త ఆలస్యమైందని, ఎలాగైనా అనుమతించాలని విద్యార్థి తండ్రి కోరారు. ఈ విషయంపై చీఫ్ ఎగ్జామినర్ రవికుమార్‌ను వివరణ కోరగా... విద్యార్థిని 20 నిమిషాలకు పైగా ఆలస్యంగా వచ్చిందని, కేంద్రంలో సిసి కెమెరాలు ఉన్నాయని తెలిపారు. పైగా పరీక్ష కేంద్రం సమస్యాత్మక కేంద్రాల జాబితాలో ఉందని, అందుకే విద్యార్థినిని అనుమతించలేదని చెప్పారు.


పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థిని

మహారాజ శ్రీ కర్నూలు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి (ప్రొహిబిషన్ మరియు ఎక్స్‌సైజ్) గారి కోర్టులో
ఓ.యస్.నెం.1070/2021

కె.సునిత ... వాది
-వర్సెస్-
జి.వంశీకృష్ణ ... ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

జి.వంశీకృష్ణ తండ్రి జి.సదాశివారెడ్డి, మెడికల్ రెప్రజెంటిటీవ్, ఇంటి.నెం.87-148, మాధవి నగర్, కల్లూరు మండలం, కర్నూలుజిల్లా.

పై నెంబరు దావా వాది,ప్రతివాది నుండి దావా మొత్తము రూ.86,000-00,ముందు వడ్డి,కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు.ఇందులో ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న 21-03-2025 తేది పగలు 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలయును. లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 21-03-2025

జె.లక్ష్మినారాయణ,
వాది పరం అడ్వకేటు,
కర్నూలు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL. JUDGE
I.A. No. 402/24, I.A. No. 403/2024
IN O.S.No. 224/2005

Between :-
Mallikarjuna Reddy Represented by its natural guardian by its sister Parvathi Wio Jolla Seena, Housewife, resident of L.B Street, Adoni **.... Plaintiff**
V/s
B.Mallamma Died LRs **.... Defendant**

NOTICE TO RESPONDENTS NO.3 & 5

3) Jayasudha D/o late Ranga Reddy, W/o Purushotam Hindu, Major, Housewife, Resident of Narayanapuram village, Danaporam Post, Adoni Mandal
5) Jayaprakash Reddy S/o late Veera Reddy, Hindu, Major, Cultivator, Resident of Narayanapuram village, Danapuram Post, Adoni Mandal.

Take notice that the above petitioner (unsound mind) has filed a suit for declaration of title in respect of suit schedule property against deceased B.Mallamina during the pendency of the suit the petitioner Le natural guardian died and impleading his own sister L.Parvathi has a guardian on behalf of petitioner B.Mallamma also died and impleaded LRs but Respondent no.3 & 5 ie, both of you not take summons as the Hon'ble Court direction to servicing summon purpose by way of substitute summons in prajashakti.

You respondent no.3 & 5 attend personally or with pleader along with objections if any before the Principal Junior Civil Judge Court Adoni on **11-03-2025 at 10:30 A.M.** otherwise the Hon'ble Court may set ex-parte and decide the case on merits.

(K.VENKATASWAMY) B.A. LLB.,
Advocate, Adoni
Cell No. 8790483779

మారెమ్మవ్వ దేవాలయంలో చోరీ

ప్రజాశక్తి - ఆస్పరి

ఆస్పరిలో వెలసిన శ్రీమారెమ్మవ్వ దేవాలయంలో గత 10 రోజుల క్రితం చోరీ జరిగినట్లు శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై సిఐ మస్తాన్ వలీని వివరణ కోరగా... జడ్‌పిటిసి దొరబాబు తమకు సమాచారం ఇచ్చారని, దేవాలయానికి వెళ్లి పరిశీలించామని, అక్కడ హుండీ ఏమాత్రం చెక్కుచెదరలేదని తెలిపారు. తాళం పగులగొట్టారని చెప్పారు. పది రోజుల క్రితం చోరీ జరిగితే పోలీసులు స్టేషన్‌లో ఫిర్యాదు చేయలేదంటే తెలిసిన వ్యక్తులే చోరీకి పాల్పడి ఉంటారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

'రజకుల అభివృద్ధికి ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలి'

ప్రజాశక్తి - ఆదోని

బీసీల సంక్షేమానికి కేటాయిస్తున్న బడ్జెట్‌లో రజకులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని రజక కార్పొరేషన్ ఛైర్మన్ సావిత్రి కోరారు. శనివారం మంత్రాలయ నియోజకవర్గ పర్యటనకు వచ్చిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కర్ణాటక, తెలంగాణ తరహాలో ఆంధ్రప్రదేశ్‌లోనూ ఆధునిక ధోబీఘాట్లను ప్రతి జిల్లా కేంద్రంలోనూ నిర్మించాలని కోరారు. ప్రస్తుతం రజక వృత్తిదారులకు ఇస్తున్న ఉచిత విద్యుత్ 150 నుంచి 250 యూనిట్లకు పెంచాలని తెలిపారు. రజకులకు కూడా ఆయా దేవస్థానాల్లో డైరెక్టర్లుగా చోటు కల్పించాలని కోరారు. మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ... సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

నాటుసారా జోలికి వెళ్లొద్దు
- ఎక్సైజ్ సిఐ సైదుల్

ప్రజాశక్తి - ఆదోని

ఆరోగ్యానికి హానికరమైన నాటుసారా జోలికి వెళ్లొద్దని ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ సైదుల్ తెలిపారు. నవోదయం 2.0లో భాగంగా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. శనివారం ఆయన మాట్లాడారు. ఆదోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఇస్వి గ్రామాన్ని సారా రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సారా తయారు చేసినా, విక్రయించినా చట్టారీత్యా నేరమన్నారు. గ్రామ, పట్టణ స్థాయిలో రెవెన్యూ, పోలీసులు, సర్పంచి, గ్రామ పెద్దలు, సోషల్ సర్వీస్ వాలంటీర్లను భాగస్వామ్యం చేస్తూ కమిటీలు ఏర్పాటు చేసి సారాపై అవగాహన, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

మానవసేవకు ప్రతిరూపం.. రక్తదానం
- రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 'రావూస్'లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మానవ సేవకు ప్రతిరూపం రక్తదానమని రావూస్ కళాశాల సిఇ తిరుమలరెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు గ్రామీణ, పట్టణ యువతకు రక్తదాన శిబిరం నిర్వహించారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులతో పాటు అధ్యాపక సిబ్బంది, గ్రామీణ పట్టణ యువత రక్తదానం చేయడానికి ముందుకొచ్చారు. ముందుగా రోటరీ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది రక్తదానం కోసం విద్యార్థుల పూర్తి వివరాలను నమోదు చేసుకుని.. తర్వాత రక్తదాతలకు రక్తదానంపై అవగాహన కల్పించారు. వివిధ రక్త పరీక్షలు నిర్వహించి రక్త దాతల నుంచి రక్తం స్వీకరించారు. రక్తదాతలకు బ్రెడ్లు, బిస్కెట్లు, పండ్లు పండ్ల రసం పంపిణీ చేశారు. కళాశాల సిఇఒ తిరుమలరెడ్డితో పాటు నలుగురు కళాశాల అధ్యాపకులు, 50 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. రక్తదాతలకు ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ తరపున డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు నటరాజ్ రెడ్డి, ఆర్గనైజర్ మాచాని నాగరాజు, కార్యదర్శి సుధాకర్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ తరపున డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ రమేష్ బాబు, స్టాఫ్ నర్సులు సుజాత, రహమత్‌బీ, ల్యాబ్ టెక్నీషియన్ ఇస్మాయిల్, పరశురామ్‌తో పాటు కళాశాల ఇన్‌ఛార్జీ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, కల్చరల్ ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జీ విజయ్ కుమార్, స్క్రిప్ట్ రైటర్ పాలరాజు, రక్తదాన శిబిర కోఆర్డినేటర్, అధ్యాపకులు నందిని, అన్నపూర్ణ, ధనుంజయ, గోవిందు, సీనియర్ అధ్యాపకులు గోరంట్ల, రామకృష్ణ, నూర్ బాషా, నరసింహులు, మనో వెంకట్, విజయరాజు, రాజేశ్వరి, శ్రుతి ప్రియా, సంపత్ పాల్గొన్నారు.

రక్తదానం నిర్వహిస్తున్న విద్యార్థినులు

వివక్షరహిత సమాజ నిర్మాణానికి కృషి
- మాజీ సర్పంచి రాజన్న

ప్రజాశక్తి - దేవనకొండ

వివక్షరహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ సర్పంచి బాటమీద రాజన్న, మాజీ ఉపసర్పంచి గిరిపోగు సత్య రాజు తెలిపారు. శనివారం మండలంలోని తెర్నేకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, అవగాహన కల్పించారు. పాఠశాలలో వివక్షత రహిత సమాజం నిర్మాణంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరినీ ప్రేమతో చూడాలని, కుల, మత విభేదాలతో చూడరాదని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, గ్రామ పెద్దలు చిన్న హనుమంతు, దుబ్బ వెంకన్న, రాజు పాల్గొన్నారు.


విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న రాజన్న, సత్యరాజు

కాటికాపరుల సమస్యలు పరిష్కరించాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి - గోనెగండ్ల

శ్మశానాల్లో గుంతలు తవ్వడంతో పాటు మృతదేహాలను పూడ్చడం, కట్టెలు పేర్చి కాల్చే కాటికాపరుల సమస్యలను పరిష్కరించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్ డిమాండ్ చేశారు. శనివారం గోనెగండ్లలో కాటికాపరుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన చేపట్టారు. తహశీల్దార్ కుమారస్వామి, ఎంపిడిఒ మణి మంజరికి వినతిపత్రం అందజేశారు. కాటికాపరుల సంఘం మండల నాయకులు కన్నయ్య, తాయప్ప, డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్షులు మారేష్, కెవిపిఎస్ నాయకులు దేవదాస్, కాటికాపరుల సంఘం నాయకులు మల్లికార్జున, శంకర్, జయరాజ్, వెంకటేష్, పేతురయ్య, లక్ష్మన్న, నాగరాజు పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

ప్రజాశక్తి - ఆలూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా ఇంటర్ పైబడిన విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ పి.ఈరేష్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. ఈనెల 20 నుంచి ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత కంప్యూటర్ శిక్షణ అందించడానికి 30 సీట్లు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసిన యువత ఈ శిక్షణకు అర్హులని, ఆసక్తి కలిగిన యువత ఈనెల 4న మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నమోదు చేయించుకోవాలని చెప్పారు. ఇతర వివరాలకు పి.ఈరేష్ 9010003132 నెంబరును సంప్రదించాలని కోరారు.

ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు
సెయింట్ జాన్స్ ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలలో

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

సెయింట్ జాన్స్ ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆదోని డీఎస్పీ ఎం.హేమలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జెఎన్‌టియుఎ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ విబి.చిత్ర గౌరవ అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ హోమియోపతి అండ్ కాస్మటాలజిస్ట్ డాక్టర్ కె.అపర్ణ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. డీఎస్పీ హేమలత మాట్లాడుతూ... మహిళల సాధికారత, సమాజంలో వారి పాత్ర, శిక్షణతో కలిగే ఆత్మవిశ్వాసం గురించి వివరించారు. ప్రొఫెసర్ విబి.చిత్ర మాట్లాడుతూ... విద్యార్థినులు కెరీర్‌ను అభివృద్ధి చేసుకోవడానికి ఎలాంటి అవకాశాలను వినియోగించుకోవాలో వివరించారు. కళాశాల డైరెక్టర్ అనసూయ, ఇంజినీరింగ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుధాకర్, ఫార్మసీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ఎమ్.వాగేశ్ పాల్గొన్నారు.

బహుమతులు అందిస్తున్న డీఎస్పీ హేమలత

మహారాజ శ్రీ కర్నూలు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి (ప్రొహిబిషన్ మరియు ఎక్స్‌సైజ్) గారి కోర్టులో
ఓ.యస్.నెం.970/2021

కె.సునిత ... వాది
-వర్సెస్-
ఇ.ఈరన్నగౌడ్ ... ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

ఇ.ఈరన్నగౌడ్ తండ్రి ఇ.మహేశ్వర్‌గౌడ్, ఇంటి.నెం.4-31-19-2, బాలాజినగర్, కర్నూలు.

పై నెంబరు దావా వాది,ప్రతివాది నుండి దావా మొత్తము రూ.91,033-00 ముందు వడ్డి,కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న తేది 21-03-2025 పగలు 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలయును. లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 21-03-2025

జె.లక్ష్మినారాయణ,
వాది పరం అడ్వకేటు,
కర్నూలు.

INTHE COURT OF THE HON'BLE IVTH ADDITIONAL JUNIOR CIVIL JUDGE : KURNOOL
O.S.NO. 140/2023

A.Chennakesava Reddy ... Plaintiff
-Vs-
P.Sreenivasulu ... Defendant

SUMMONS TO DEFENDANT

A.Chenna Kesava Reddy
S/o Rama Krishna Reddy, Hindu,Business,
H.No.18-715-1,Madhavi Nagar,
Near Amma Hospital,Kurnool District.

Please take notice that the above Plaintiff has filed above case against you for recovery of money. In spite of summons through Court and registered post you are avoiding the same. Hence this notice. You should appear before the Hon'ble Court on **09-04-2025 by 10.30 AM.** either in person or through Advocate; otherwise the matter will be decided in your absence.

By Order

S.SIVA RAMA KRISHNA PRASAD,
S.J.SHAREEF,
Advocates for Plaintiff
Kurnool.

మహారాజ శ్రీ కర్నూలు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఇ.పి.నెం.65/2024 ఇన్ ఓ.యస్.46/2023

పి.జాకీర్‌బాష ... డిక్రిహోల్డర్
-వర్సెస్-
జె.అశోక్‌కుమార్ ... జె.డి.అర్

వేలం ప్రకటన

పై కేసులో డిక్రి హోల్డర్ తనకు రావలసిన డిక్రి మొత్తం రూ.26,81,413/- మరియు వగైరాలు రాగోరి రెస్పండెంటు/జె.డి.అర్ తాలుకు షెడ్యూలు ఆస్థిని 13-3-2025 ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు వేలము వేయుదురు కొనదలచిన వారు వేలంలో పాల్గొని పాట పాడవచ్చును.

షెడ్యూలు :

House present beraring Door No.9/332 (having Two Floors along with Shop) Situated in 9th ward Pinjari Street,Within the limits of Kurnool Municipal Corporation, Kurnool within the following boundaries.

BOUNDARIES :
East : Sandu Rastha.
West : House of Pinjari Fakruddin.
North : House of Rasool Bi Sons.
South : Public Road.

Measurements :-
East-West : 16.1/4 feet.
North - South : 11 feet.
Total Extent is 19.86 Sq.Yards.
Ground floor Construction 178.75 Sq.Feet.
First Floor construction area is 150 Sq.Feet.
Second Floor construction area is 150 Sq. Feet.
NATURE OF CONSTRUCTION :RCC
Approximate Value is Rs.12,00,000/-

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 13-03-2025

హెచ్.కె.జలంధర్‌రావు,
జి.గోపాలక్రిష్ణ,
డి.హెచ్.ఆర్ తరుపు అడ్వకేట్లు
కర్నూలు.